# PRTU-GUNTUR

### సశాస్త్రీయంగా 10వ వేతన సవరణ సంఘమునకు PRTU సిఫార్సులు

ఉపాధ్యాయుల కనీసవేతనం రూ. 23,300/-లుగా ఉండాలని 10వ వేతన సవరణ సంఘ ఏకసభ్య కమీషనర్ శ్రీ ప్రదీప్‌కుమార్ అగర్వాల్‌కు PRTU నాయకులు తెలియచేయుట జరిగినది. ది. 28-5-2013న PRTU పక్షాన 30 పేజీల ప్రతిపాదనలను 10వ PRC కు సమర్పించుట జరిగినది. ఈ కార్యక్రమములో PRTU రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శ్రీ పి. వెంకటరెడ్డి, శ్రీ పి. సరోత్తమరెడ్డిలతో పాటు శాసనమండలి సభ్యులు సర్వశ్రీ గాదె శ్రీనివాసులునాయుడు, కె. జనార్ధనరెడ్డి, బి. పుల్లయ్య, పూల రవీందర్, మాజీ శాసనమండలి సభ్యులు గౌ॥ శ్రీ బి. మోహనరెడ్డి, పంచాయతీరాజ్ ఉపాధ్యాయ ఎడిటర్, శ్రీ నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మన సంఘ ప్రతిపాదనలను సమగ్రముగా పరిశీలించి వీలైనంత త్వరలో నివేదిక పూర్తి చేసి ప్రభుత్వానికి సమర్పిస్తామని కమీషనర్ హామీ ఇచ్చియున్నారు. గత PRC లలో అధికారిగా పనిచేసిన సమర్ధవంతమైన అపార అనుభవము, సమస్యల పట్ల అవగాహన ఉన్న కమీషర్ శ్రీ పి. కె. అగర్వాల్ ఉపాధ్యాయ సమాజమును ఆర్ధికంగా, సామాజికంగా గౌరవ స్థితిలో ఉండునట్లు ఉపాధ్యాయులకు సంబంధించిన వేతన స్కేళ్ళు సిఫార్సుచేస్తారని ఆశిద్దాం.

PRTU ప్రతిపాదించిన వేతన స్కేళ్ళు సీనియర్లకు ఎంతో లాభదాయకముగా ఉండి సీనియర్ జూనియర్ కన్నా ఏ పరిస్థితులలోను ఎక్కువ వేతనం పొందేలా జాగ్రత్తలు తీసుకొనుట జరిగినది. కేంద్ర ప్రభుత్వ స్కేళ్ళు, జాతీయ స్థాయిలో ధరల సూచికలను ఆధారముగా చేసుకొని, శాస్త్రీయ పద్ధతిలో సమగ్ర అధ్యయన నేపథ్యములో ఈ ప్రతిపాదనలు పూర్తి అనుభవము ఉన్న మన PRTU నాయకుల ఆలోచనారీతికి అనుగుణముగా తయారుచేయబడినవి.

ప్రచారము కొరకు కాకుండా వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ప్రభుత్వము నిర్ణయించిన Parameters పరిధిలో మన సంఘం చేసిన ప్రతిపాదనలు అందరి మన్ననలు పొందినవి.

10 వ వేతన సంఘమునకు PRTU పక్షాన ప్రతిపాదనలు అందించుటలో రాష్ట్ర నాయకత్వమునకు, శాసనమండలి సభ్యులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారములు అందించిన రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, శ్రీ జి.వి. రామకృష్ణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు శ్రీ సి.వి.యస్. మణి, సీనియర్ నాయకులు శ్రీ బి. మోహనరెడ్డి ( సంగారెడ్డి) తదితరులకు మన సంఘ పక్షాన అభినందనలు తెలియచేయుచున్నాము. ఈ ప్రతిపాదనల పూర్తి ప్రతి www.prtuap.com లో కలవు.

### 10వ వేతన సవరణ సంఘమునకు PRTU చేసిన ప్రతిపాదనలలో విశేషాంశములు

- ది. 1-7-2013 నుండి వేతనములు అమలయ్యేవిధముగా నూతన స్కేళ్ళు అమలులోకి తేవాలి.
- గత PRCల సిఫార్సుల మాదిరిగానే మాస్టర్ స్కేల్ విధానమునుకొనసాగిస్తూ, ది. 1-7-2013 నాటికి ఉన్న కరువు భత్యమును మూల వేతనములో కలిపి 60% ఫిట్‌మెంట్ ప్రయోజనముతో వేతనములను స్థిరీకరించాలి.
- 80స్టేజీలు, 26 సెగ్మెట్స్ తో మాస్టర్ స్కేల్ ఉండాలి. కనిష్ట, గరిష్ట వేతనముల నిష్పత్తి 1 : 9.7 గా ఉండాలి.
- వార్షిక ఇంక్రిమెంట్ పూర్వపు వేతనముపై 3% పెంపుతో ఉండాలి.
- ప్రతిపాదించిన మాస్టర్ స్కేల్ :

**14200-430-15490-470-16900-510-18430-550-20080-600-21880-660-23860-720-26020-780-28360-850-30910-930-33700-1010-36730-1100-40030-1200-43630-1310-47560-1430-51850-1560-56530-1700-61630-1850-67180-2020-73240-2200-79840-2400-87040-2610-94870-2850-103420-3100-112720-3380-122860-3690-137620.**

- ఉపాధ్యాయులకు సంబంధించి సెకండరీగ్రేడ్ తత్సమాన టీచర్లకు 23200 – 71220 వేతన స్కేల్ స్కూల్ అసిస్టెంట్ కేడర్ వారికి 31840 – 92260 వేతన స్కేల్, ప్రధానోపాధ్యాయులకు మరియు మండల విద్యాధికారులకు 38930 – 103420 వేతన స్కేళ్ళను ప్రతిపాదించుట జరిగినది.
- స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్ల విధానము కొనసాగిస్తూ గరిష్ట పరిమితిని తొలగించాలి. తదుపరి వేతన సవరణ వరకు "స్టాగ్నేషన్ ఇంక్రిమెంట్ల"ను కొనసాగించాలి.
- ది. 1-7-2008 నుండి వర్తించే విధముగా సీనియర్లకు గత PRC లో జరిగిన నష్టమును తొలగించుటకు ప్రతి 4 సం॥ సర్వీస్‌కు ఒకటి చొప్పున వెయిటేజ్ ఇక్రిమెంట్ ఇవ్వాలి. స్టెప్ అప్‌కు సబ్జక్టుతో సంబంధం లేకుండ స్కూల్ అసిస్టెంట్ కేడర్‌నే పరిగణనలోకి తీసుకోవాలి.

**అప్రయత్న పదోన్నతి పథకము**

- ప్రస్తుత 6/12/18/24 సం॥ల స్కేళ్ళతో యున్న 4 అంచెల అప్రయత్న పదోన్నతి పథకస్థానములో 5/10/15/20/25 సం॥ల స్కేళ్ళతో 5 అంచెల అప్రయత్న పదోన్నతి పథకమును ప్రవేశపెట్టాలి.
- SPP-II స్కేలు పొందిన అనంతరము పదోన్నతి పొందినప్పుడు FR22 (B) ప్రకారము వేతన స్థిరీకరణ జరగాలి.

HRA & CCA & D.A.

- గ్రేటర్ హైదరాబాద్‌కు 35% అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు 30%, అన్ని జిల్లా కేంద్రాలకు 25%, మునిసిపాలిటీలకు 20%, గ్రామాలకు 15% చొప్పున జనాభాతో సంబంధం లేకుండా ఇంటి అద్దె భత్యము (HRA) ఇవ్వాలి. నగర, పట్టణములకు 20 కి.మీ.ల పరిధిలోని గ్రామాలలో పనిచేయుచున్న ఉద్యోగులకు అలాగే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 25 కి. మీ. వరకు పనిచేసే ఉద్యోగులకు సంబంధిత పట్టణ, నగర HRA ను వర్తింపచేయాలి.
- అలాగే CCA ను రెట్టింపుచేసి, సంబంధిత నగర పరిధిలోని 20 కి. మీ.ల పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా దీనిని వర్తింపచేయాలి.
- కన్వర్షన్ పద్ధతి కాకుండా కేంద్రప్రభుత్వము ప్రకటించిన కరువుభత్య శాతంతో సమానముగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కూడ వర్తింపచేయాలి.
- 180 రోజుల కన్నా ఎక్కువ పెట్టిన సెలవుకాలమునకు కూడ HRA, CCA చెల్లించాలి.

పెన్షన్

- సర్వీస్‌తో నిమిత్తము లేకుండా ఉద్యోగి/ఉపాధ్యాయుడు పదవీ విరమణ చెందుతేదీనాడు పొందుచున్న మూలవేతనములో 60% పింఛనుగా మంజూరుచేయాలి. ఇదే సూత్రము స్వచ్ఛంద పదవీవిరమణకు మరణసందర్భములో కూడ వర్తింపచేయాలి.
- కమ్యూటేషన్ (40%) అనంతరము తిరిగిపూర్తి పింఛన్ పొందుటకు అవసరమైన కాలపరిమితిని 15 సం॥ల నుండి 12 సం॥లకు తగ్గించాలి.
- స్వచ్ఛంద పదవీ విరమణ చెందుటకు కావలసిన కనీస సర్వీస్‌ను ప్రస్తుత 20 సం॥ల నుండి 15 సం॥లకు తగ్గించాలి.
- పెన్షనర్లకు, ఫ్యామిలీపెన్షనర్లకు అంత్యక్రియలకు అగుఖర్చు రూ. 10,000/ల నుండి రూ. 20,000/లకు పెంచాలి. మెడికల్‌అలవెన్స్ నెలకు రూ. 200/ల నుండి రూ. 1000/-లకు పెంచాలి.
- ప్రస్తుతము 75 సం॥ల వయస్సుదాటిన తేదీనుండి పెన్షనర్లకు 15% తో ప్రారంభించి ప్రతి 5 సం॥లకు 5% చొప్పున పెంచుతూ అదనపు మొత్తము పెన్షన్‌తో ఇచ్చుచున్నారు.ఆ వయస్సును 65 సం॥లతో ప్రారంభించి 65 –70 సం॥ల మధ్య వయస్సుగలవారికి బేసిక్ పింఛనులో 5%, 70–75 సం॥ల మధ్య వయస్సువారికి 10%, 75–80 సం॥ల మధ్య వయస్సువారికి 20%, 80–85 సం॥ల మధ్య వయస్సువారికి 35%, 85–90 సం॥ల మధ్య వయస్సువారికి 50%, 90–95 సం॥ల మధ్య వయస్సువారికి 65%, 95–100 సం॥ల మధ్య వయస్సువారికి 80%, 100 సం॥లపై మధ్య వయస్సువారికి 100% ఇవ్వాలని ప్రతిపాదించటమైనది.
- ది. 1-4-61 కు ముందు పదవీవిరమణ చేసిన ఉద్యోగ, ఉపాధ్యాఉలకు, ఫ్యామిలీ పింఛనుదారులకు ఇచ్చే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ కనీస మొత్తమును రూ. 8520/కు పెంచాలి.
- పదవీవిరమణ అనంతరము సంపాదితసెలవు, అర్ధజీతపుసెలవు నగదుగా మార్చుకొనుటకు ప్రస్తుతము రెండురకాల సెలవులు కలిపి గరిష్టముగా 300 రోజులకు అనుమతిస్తున్నారు. ఈ పద్ధతిని ఏసెలవుకు ఆ సెలవు విడివిడిగా, 300 రోజుల గరిష్టపరిమితితో నగదుగా మార్చుకొను సదుపాయము కల్పించాలి.

- పదవీవిరమణ గ్రాట్యుటీసూత్రమును (DAతో కలిపి) యధాతధంగా కొనసాగిస్తూ గరిష్టపరిమితిని 20 లక్షలకు పెంచాలి(ప్రస్తుతము 8 లక్షలు)
- సర్వీస్ మొత్తములో అర్ధజీతపు సెలవును వైద్యకారణాలతో మదింపుచేసుకొను గరిష్టపరిమితి 240 రోజులకు (480 అ. జీ. సెలవులు) తొలగించాలి.

**ఎలవెన్సులు - అడ్వాన్సులు**

- అంగవికలురకు ఇచ్చే కన్వేయన్స్ ఎలవెన్సు మూలవేతనములో 10% చొప్పున ఇచ్చి, గరిష్టపరిమితిని తొలగించాలి.
- అననుకూల వాతావరణములో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు గరిష్టముగా నెలకు రూ. 7500/ చొప్పున ఇవ్వాలి. అలాగే సుద్దముక్కలను వాడటం వలన వచ్చే శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు అయ్యే వైద్యఖర్చుకు నెలకు రూ. 1500/ చొప్పున ఇవ్వాలి. రిఫరెన్స్ బుక్స్ కొనుగోలుకు కూడ ఎలవెన్సు నెలకు రూ. 1500/ చొప్పున ఇవ్వాలి.
- తమిళనాడు రాష్ట్రములో అమలుచేస్తున్న విధముగా కుగ్రామాలలో ఎటువంటి రోడ్ సౌకర్యము లేని ప్రాంతాలలో పనిచేస్తున్న వారికి 10% HRA తో సమానమైన "ఎలవెన్స్" ఇవ్వాలి.
- ప్రధానోపాధ్యాయుల ఎలవెన్సులు, హయ్యర్ క్లాస్ ఎలవెన్సులు 3 రెట్లు, అంధ ఉపాధ్యాయులకు ఇచ్చే రీడర్స్ ఎలవెన్సును 4 రెట్లు పెంచాలి.
- మ్యారేజ్ ఎడ్వాన్స్‌ను కుమార్తెలకు రూ. 3 లక్షల చొప్పున కుమారులకు రూ. 2 లక్షల చొప్పున పెంచాలి.
- మోటార్‌కారు కొనుగోలుకు కూ. 5 లక్షలు, మోటార్‌సైకిల్ కొనుగోలుకు రూ. 80,000/ చొప్పున కంప్యూటర్ కొనుగోలుకు రూ. 50,000/ చొప్పున అడ్వాన్సు పెంచాలి. సంబంధిత రివాల్వింగ్ ఫండ్ నిల్వలను 50% పెంచాలి.
- పండుగ అడ్వాన్సు, ఎడ్యుకేషనల్ అడ్వాన్సు రూ. 10,000/ చొప్పున పెంచాలి. వేతన స్కేలుతో సంబంధం లేకుండా నాన్‌గజిటెడ్ ఉపాధ్యాయులందరికి ఈ అడ్వాన్సులు ఇవ్వాలి.
- ఎడ్యుకేషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ గరిష్టపరిమితిని ప్రస్తుత రూ. 1000/ల నుండి రూ. 10,000/- లకు పెంచాలి. నాన్‌గజిటెడ్ ఉపాధ్యాయులందరికి వర్తింపచేయాలి.
- గృహనిర్మాణము కొరకు ఇచ్చే అప్పులపై వడ్డీను 3% కు తగ్గించాలి.
- ప్రయాణ కరువుభత్యమును సెకండరీ గ్రేడ్ స్థాయి టీచర్లకు రోజుకు రూ. 300/- చొప్పున (ప్రస్తుతము రూ. 150/-), స్కూల్ అసిస్టెంట్స్‌కు రోజుకు రూ. 400/-ల చొప్పున, ప్రధానోపాధ్యాయులకు రూ. 500/చొప్పున పెంచాలి (ప్రస్తుతము వీరిరువురికి రూ. 200/- చొప్పున డి.ఏ.)
- అర్ధజీతపు సెలవుకాలములో పూర్తివేతనముపై కరువుభత్యము ఇవ్వాలి.

**జనరల్ అంశములపై ప్రతిపాదనలు**

- ఉపాధ్యాయుల, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును కేంద్రప్రభుత్వ మరియు కొన్ని రాష్ట్రాలతో సమానముగా 60 సం॥లకు పెంచాలి.
- ఉన్నతపాఠశాలల్లోని వ్యాయామ, భాషాపండితుల పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలి.
- 1984-1996 మధ్యకాలములోరూ. 398/ వేతనముతో నియమితులైన స్పెషల్‌టీచర్లకు సం॥నకు ఒకటి చొప్పున నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
- ప్రసూతి అయిన మహిళాటీచర్లకు 6నెలల కాలము వరకు నెలకు రూ. 2000/- చొప్పున ప్రసూతి ఎలవెన్సు ఇవ్వాలి.
- కుటుంబసభ్యులు మరణించినప్పుడు సంబంధిత కర్మకాండల క్రతువు జరుపుకొనుటకు 11 రోజుల ప్రత్యేకసెలవు ఇవ్వాలి.
- సక్సెస్ పాఠశాలల్లో పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్ల పోస్టులు మంజూరుచేయాలి.
- ప్రతి యు.పి. పాఠశాలకు పి.ఇ.టి.పోస్టు మంజూరుచేయాలి.
- ప్రతి ప్రాథమిక పాఠశాలకు తెలుగు, ఆంగ్లభాషా పండితులను నియమించాలి.
- బ్యాంక్ ఉద్యోగాలకోసం నిర్వహిస్తున్న IBPS మాదిరిగా ఒకే పరీక్షతో ప్రతిసంవత్సరము DSC నిర్వహించాలి.
- అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఉండే విధముగా ఉప విద్యాశాఖాధికారుల పోస్టుల సంఖ్యను పెంచాలి.
- కేంద్రప్రభుత్వమిస్తున్న తరహాలో మహిళా ఉపాధ్యాయినులకు 2 సం॥ల Child Care Leave ఇవ్వాలి.
- పాఠశాలల్లో పనిచేయుచున్న మహిళా బోధనేతర సిబ్బందికి కూడ మహిళా ఉపాధ్యాయినులకు ఇచ్చునట్లు అదనముగా 5 ప్రత్యేక క్యాజువల్ సెలవులు ఇవ్వాలి.
- పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల ZPPF ను GPF గా మార్చాలి.
- రాష్ట్రములోని అన్ని విద్యాసంస్థలు ఒకే గొడుగు క్రిందకు తేవాలి.
- ఎక్స్‌గ్రేషియా ఎలవెన్సు గెజిటెడ్‌లకు 5 లక్షలు (ప్రస్తుతమురూ. 1.8 లక్షలు), నాన్‌గజిటెడ్‌లకు రూ. 3 లక్షలు (ప్రసుతము రూ. 60 వేలు), క్లాస్ -4 ఉద్యోగులకు రూ. 2 లక్షలు (ప్రస్తుతము రూ. 40వేలు) చొప్పున పెంచాలి.
- ప్రస్తుత జి.ఐ.యస్. చందా రేట్లను మరియు కవరేజ్ 4 రెట్లకు పెంచాలి.
- ఉన్నతచదువులైన M.Phil/P.hd., చదువుకొనుటకు స్టడీలీవ్‌ను ఇవ్వాలి.
- పాఠశాల / ఆఫీసు నుండి ఇంటికి అలాగే ఇంటినుండి కార్యాలయమునకు వెళ్ళునప్పుడు రోడ్డుప్రమాదాల్లో మరణిస్తే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ. లక్షనుండి రూ. 1.5 లక్షలకు పెంచాలి.
- నెల మొదట 1వ తేదీ పుట్టినరోజు ఉన్నవారు 58/60 సం॥ల అనంతరము అదేనెల చివరితేదీకు పదవీవిరమణ చెందునట్లు అవకాశము ఇవ్వాలి. (ప్రస్తుతము ముందునెల చివరితేదీకు పదవీవిరమణ చెందుచున్నారు).
- కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ పరిధిలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులు 10%కన్నా ఎక్కువ పొదుపుచేసుకొనుటకు వీలుగా GPF తరహాలో ఒక "నాన్-కంపల్సరీ" పొదుపుపథకము ప్రవేశపెట్టాలి.
- 6నెలల వరకు వైద్యకారణాలపై జీతనష్టపు సెలవుపెట్టినపుడు "వార్షిక ఇంక్రిమెంట్" ప్రీపోన్ చేయు అధికారము ప్రస్తుతము శాఖాధిపతులకు దఖలుచేయబడినది. ఈ అధికారము జిల్లా కంట్రోలింగ్ అధికారికి ఇవ్వాలి.
- అప్రయత్న పదోన్నతి పథకము పొందిన వారికి కూడ 6g(1) ను (1992 వేతన స్కేళ్ళలో మాదిరిగా) వర్తింపచేయాలి. ప్రస్తుతముపదోన్నతికి మాత్రమే ఈ 6g(1) వర్తింపచేస్తున్నారు.
- అన్ని ఉన్నతపాఠశాలలకు, మండల వనరుల కేంద్రాలకు,ఉపవిద్యాశాఖాధికారి కార్యాలయములకు Staff Pattern ప్రకారము పోస్టులు మంజూరుచేయాలి.
- వృత్తివిద్యా ఉపాధ్యాయులకు సర్వీస్‌రూల్స్ రూపొందించాలి. వీరికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలి.
- ప్రధానోపాధ్యాయులు వేసవిసెలవులంతా వివిధరకాల పనులతో పాఠశాలలకు హాజరగుచున్నారు. వీరికి నాన్ వెకేషన్ ఉద్యోగులతో సమానముగా 30 రోజుల సంపాదిత సెలవులివ్వాలి.
- ఉపాధ్యాయినులకు సంపాదితసెలవును దామాషా పద్ధతిలో సంవత్సరమునకు 23 రోజులు ఇవ్వాలి.
- ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు, అన్‌ఎయిడెడ్ సర్వీస్‌కు రక్షణ కల్పించాలి.
- మధ్యాహ్నభోజన పథకబాధ్యతల నిర్వహణకు మండల యూనిట్‌గా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచేయాలి.

**హెల్త్‌కార్డులు**

- ఎయిడెడ్ టీచర్లతో సహా అందరికి హెల్త్‌కార్డులకు ఎటువంటి సీలింగ్‌పరిమితి లేకుండా ఇవ్వాలి. "అవుట్-పేషెంట్" చికిత్సకు కూడ హెల్త్‌కార్డును వర్తింపచేయాలి. పనిచేసిన మేనేజ్‌మెంట్‌తో సంబంధం లేకుండా పెన్షనర్లందరినీ ప్రభుత్వ పెన్షనర్లుగా పరిగణించి హెల్త్‌కార్డులు ఇవ్వాలి.

**యల్.టి.సి.**

- సర్వీస్‌లో రెండుసార్లు ఒకసారి ఉత్తరభారతదేశము, మరొకసారి దక్షిణభారతదేశము యాత్ర చేసే విధముగా యల్.టి.సి. సౌకర్యము ఉండాలి. ఇతరరాష్ట్రాల టూరిజం బస్సుల ప్రయాణమును కూడా అనుమతించాలి. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు రాష్ట్రమంతా ఒకసారి ఉచితముగా ప్రయాణము చేసే సౌకర్యము కల్పించాలి.
- ఉపాధ్యాయులందరికీ ప్రతి సం॥ 15 రోజుల నిర్బంధ శిక్షణను బోధనాంశములపై ఇవ్వాలి.
- గుర్తింపులేని పాఠశాలలకు ఎట్టినోటీస్‌లేకుండా మూసివేయాలి. నోటీసులతో కాలయాపనచేయరాదు. గుర్తింపుపొందిన తర్వాతనే పాఠశాలలను తెరుచుటకు అనుమతించాలి.
- ప్రైవేట్ పాఠశాలల్లో చదివే 25% విద్యార్థులకు ట్యూషన్‌ఫీజ్ ప్రభుత్వమే భరించాలని సూచించే RTE Act - 2009లోని అంశమును తొలగించి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు తోడ్పడానికి సిఫార్సుచేయటమైనది. నగదుబదిలీ పథకమును ప్రభుత్వపాఠశాలల్లోని విద్యార్థులకు కూడ అమలుచేసి అవినీతిని అరికట్టాలి.

పై సిఫార్సులకు అదనముగా మానవవనరుల అభివృద్ధిని పరిపాలనపరమైన సంస్కరణలు మరియు ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌కు సంబంధించి కూడ ప్రతిపాదనలు ఇవ్వబడినవి. ఈ ప్రతిపాదనలు ప్రతియొక్క ఉపాధ్యాయునికి అందేవిధముగా ప్రతి PRTU కార్యకర్త కృషిచేయాలి.

జై PRTU

అభినందనలతో

| | |
|---|---|
| సి.వి.యస్.మణి | డి. శ్రీనివాసరెడ్డి |
| అధ్యక్షులు | ప్రధానకార్యదర్శి |